


కాంటీన్‌లో ఒకమూలగా కూర్చున్నారు ఇందిరా, పద్మ. సర్వర్‌కి కాఫీలుచెప్పి ఇందిర వైపు తిరిగి 'ఇప్పుడయినా చెబుతావా ఇందిరా?' అంది పద్మ.

టేబుల్‌ని పరీక్షగా చూస్తున్నదల్లా తలెత్తి 'ఏమిటి?' అంది ఇందిర.

పద్మ ఒక్కనిముషం మాట్లాడకుండా ఊరుకుంది.

'ఏమిటి పద్మా చెప్పేది?' రెట్టించింది ఇందిర.

'నేను కొన్ని విషయాలు నిన్ను సూటిగా అడుగుదామనుకుంటున్నాను ఇందిరా— అలా అడిగేపాటి చనువు నువ్వే నాకిచ్చావు. అడగవలసిన అవసరంకూడా కలిగించావు' అని క్షణం ఆగి 'రాత్రి నువ్వు చాలా ఆలస్యంగా వచ్చావు తెలుసా?' అంది.

'అవును'

'రాత్రే నిన్ను అడిగాను— ఇంత ఆలస్యం అయిందేమని. కాని నువ్వు నా ప్రశ్నకి సమాధానం చెప్పలేదు. నీ ముఖం చూసిన తరువాత ఆ ప్రశ్న మళ్లీ అడగ బుద్ధి కాలేదు నాకు.

ఇందిర మాట్లాడకుండా బల్లమీద ఉన్న నీళ్లతో గీతలుగీస్తూ కూర్చుంది. పద్మకూడా కాసేపు వాటివంక చూస్తుండి పోయింది — తరువాత ఏం మాట్లాడాలా అన్నట్టు.

ఇంతలో సర్వర్ కాఫీలు తీసుకువచ్చాడు. అతని దగ్గరనుంచి బిల్లు, తన ముందున్న కాఫీని అందుకుని—

'నువ్వు మంచిదానివి ఇందిరా. అందుకనే ఇంతగా తరిచితరిచి అడుగుతున్నాను. ఇక్కడి వాతావరణం బాగా తెలిసినదాన్ని నేను. ఇక్కడ ఒక ఆడపిల్ల చేరాక జరిగేకథ యావత్తూ ఎరుగున్నదాన్ని. కావాలంటే చెబుతాను విను—రెండు మూడుసార్లు

అతని కారులో నువ్వు వెళ్ళినప్పుడు మీరు వెళ్ళినది బ్యారేజిమీదికి కదూ!'

ఇందిర తలెత్తి ఆమెవంక ఆశ్చర్యంగా చూసి అంతలో నవ్వేసి 'ఈ ఊళ్లో అంతకన్న వెళ్లేందుకు మంచిస్థలం ఇంకే ముందిలే!' అంది—

'సరే. రాత్రి విహారు వెళ్ళినది మామిడి తోటలకేసి కదూ!'

ఈ సారి నిజంగా ఆశ్చర్య పోయింది ఇందిర.

'ఎలా తెలుసు?'

'ఎలా తెలియడం ఏముంది ఇందూ— 'సాలెగూటిలోకి పోయిన పురుగు పతనం' అన్న కథకి ఇతివృత్తం ఎప్పుడూ ఒక్కటే! లేకపోతే పడడంలో నే తేడా.'

ఈ మాటలు అంటున్నప్పుడు ఆమె గొంతు వణకడం గమనించి పద్మ వంక సూటిగా చూసింది ఇందిర. ఆమె కళ్ళు నీళ్లతో నిండి ఉండటం చూసి 'అదేమిటి పద్మా, ఏడుస్తున్నావా?' అంది ఖంగారుగా.

కర్చీఫు కళ్లకి అడ్డంపెట్టుకుంది పద్మ.

'ఛ. ఛ. ఏమిటి పద్మా, ఇంతలోనే అలా అయిపోయావు. నువ్వేదో బాధపడుతున్నావు నాకు చెప్పవూ?'

పద్మ కాసేపుదాకా మాట్లాడలేక పోయింది. కర్చీఫు తీసిన తరువాత ఆమె ముఖం చూసిన ఇందిర గభాలున కుర్చీ లోంచి లేచి ఆమె పక్కన కూర్చుని 'చెప్పవూ పద్మా, ఎందుకు ఏడుస్తున్నావు? నన్ను గురించి కాదు కదా!'

'నిన్ను గురించి, నన్నుగురించి మన లాంటి దిక్కులేని ఆడపిల్లల గురించి' అంది దిగులుగా పద్మ.

కాసేపు ఎవరూ మాట్లాడలేదు.

'నాకు జరిగిన అనుభవం నీకు జరగ కుండా ఉండాలని వేయి దేముళ్లకి మొక్కు కున్నాను. కాని...నేను భయపడినంతా అయిందనిపిస్తోంది ఇందిరా!'

'ఇంతకీ నీకెలా తెలుసునో చెప్పలేదు నువ్వు—నా దగ్గర నీ బాధని దాస్తున్నావు.'

'చెప్పేందుకేముంది ఇందూ, నేనూ సాలె గూటిలో చిక్కుకుని సర్వస్వం పోగొట్టు కున్న పురుగునే!'

'మై గాడ్!'

'అవును. ఇదంతా ఒకపద్ధతి ప్రకారం జరుగుతుంది. మొదట పరిచయం, తరు వాత కారు షికార్లు, ఆ తరువాత...' మాట్లాడలేకపోయింది.

'పద్మా ప్లీజ్, నాకు సరిగా అర్థం కాకుండా మాట్లాడుతున్నావు. నువ్వు కూడా రాంప్రసాద్‌తో తిరిగావా...ఐమీన్, కారులో నిన్నుకూడా తిప్పాడా?'

'కనుకనే మొదట ఎక్కడికి వెళ్ళేది. తరువాత ఎక్కడికి తీసుకుని వెళ్లేది తెలుసు నాకు.'

'నీకు ఉద్యోగం వేయించింది కూడా రాంప్రసాదేనా?'

'మామూలుగా ఇంటర్వ్యూకి రమ్మన మన్నారు. ఉన్న సర్టిఫికేట్లు తీసుకుని వచ్చాను. అప్పుడు నన్నడిగింది నా జీవిత విశేషాలు మాత్రమే. నాకు ఎవరెవరున్నదీ, నేను ఎవరిమీద ఆధారపడి ఉన్నదీను! చెప్పాను. ఉద్యోగం నాకు చాలా అవసరమని కూడా చెప్పాను.

వచ్చినవారందరిలోనూ తక్కువ అర్హత లున్నా నాకే ఈ ఉద్యోగం రావడంతో మహా నందపడిపోయాను. కేవలం నా జాలి కథని విని నాకు ఉపాధి కలిపించిన రాంప్రసాద్ దేముడిలా అగపడ్డాడు నాకు. ఆయనపట్ల నా హృదయం అంతా కృతజ్ఞతతో నిండి పోయింది.

నన్నెంతగానో ఆదరిస్తూ, ఆఫీసుపనిలో తప్పులుచేసినా ఏమీ అనకుండా వాటిని సరిదిద్దుతుండేవాడు రాంప్రసాద్. ఇటువంటి ఆఫీసులో ఉద్యోగం రావడం, అందునా అతనిలాంటి వ్యక్తి మానేజరుకావడం నా అదృష్టం అనుకుంటుండేదాన్ని.

అక్కడనుంచి మొదలయింది రాంప్రసాద్ కార్యక్రమం. కారులో ఎక్కమనేవాడు. అలా చేయకపోతే ఒక మంచిమనిషి మనసును నొప్పించినట్లవుతుందని ఆయనతోపాటు కారులో కూర్చునేదాన్ని. అలా బ్యారేజి మీదికి షికారుకి తీసుకువెళ్లేవాడు అక్కడ ఏవేవో విషయాలు మాట్లాడేవాడు. ఆఫీ సులో మంచివాళ్లు చేరడమనేది నిజంగా ఆఫీసరు అదృష్టం అని, కనీసం నాలాంటి ఒక్కతయినా ఉన్నందుకు తనెంతో ఆనంద పడుతున్నానని అనేవాడు.

రాంప్రసాద్ గతాన్నిగురించి హెచ్చరి కలు విన్నా పట్టించుకోలేదు— 'మనం మంచిగా ఉన్నంతకాలం ఒకరు మనసేమి చేయగలరు' అన్న తత్వం నాది.

ఒకరోజున మంచి హుషారుతో ఉన్నాడు మనిషి. బ్యారేజినుంచి కారు తిప్పిన నడుపుతూ నాతో ఏవేవో మాట్లాడుతూ తీసుపోయి కారు ఆపాడు. తీరా చూద్దును కదా ఎక్కడో ఊరి బయట తోటల్లో ఉన్నాం. భయం వేసింది.

కాని అప్పటికే పరిస్థితి చేయి దాటి పోయింది. రాంప్రసాద్ నిజస్వరూపం చూసి నీరయిపోయాను. బతిమాలాను. అటువంటి దాన్ని కానని, కేవలం స్నేహితురాలిగా చూడ మన్నాను.

అరిచినా ఆదుకునే ప్రాణి లేదు చుట్టు ప్రక్కల—చెట్లు తప్ప.

నా సర్వస్వాన్ని కోల్పోయానా రోజు!'

'స్కౌండ్రల్' అంది ఇందిర కోపంగా.

'ఇక నెన్ని తిట్టుకున్నా ప్రయోజన మేముంటుంది ఇందూ! తరువాత అతని ఛాయలకి కూడా పోవడం మానుకున్నాను. అతనికీ అవసరం తీరిపోయిందిగా—నా ఊసు పెద్దగా పట్టించుకోడు!!

'ఇంతయినా ఆ రాస్కెల్ దగ్గర ఎలా పనిచేస్తున్నావు పద్మా, కనీసం హెడాఫీసుకి తెలియబరచక పోయావు వీడి ప్రవర్తన?'

పేలవంగా నవ్వేసింది పద్మ.

'పిచ్చిదానా, పైకి రాసినా అల్లరిపడేది నేనే! ఈ విషయం నలుగురి నోళ్లలో పడితే నా భవిష్యత్తేమయిపోతుం దంటావు? పై ఆఫీసులో మాత్రం నా మాట వింటారని నమ్మకం ఏముంది?'

'నో, నో, నువ్వు పొరపడుతున్నావు. తప్పు కుండా...అయినా ఎవరికివారు 'అల్లరి, మన కెందుకులే' అనుకోబట్టే ఈ మగాళ్ళు ఇలా పేట్రేగిపోతున్నారు' అంది కోపంగా.

'ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి పోదామను కున్నాను. కాని ఈ కాస్త ఆధారం పోయాక నా గతి ఏంకాను. ఉన్నది ఒక్క అన్నయ్య మాత్రం. అమ్మ ఉంటే ఆవిడ వడిలో తలపెట్టుకుని భారం తీరేదాకా ఏడ్చేసే దాన్ని. మా అన్నయ్య నాకు ఈ మాత్రం టైపు నేర్పించడంతో తన బాధ్యత ఐపోయిం దనుకుంటున్న వ్యక్తి వదినకి నా పొడ గిట్టదు. వాళ్ళపిల్లల నోటిదగ్గరది నాకు పెడుతున్నామని చెప్తూండేది. ఆ బాధలు పడలేక ఎక్కడయినా చిన్న ఉద్యోగం సంపా యించుకుందామని తాపత్రయ పడ్డాను.

ఖ్యుడు అన్నయ్యకి వామీద అపేక్ష పెరిగింది. వదిన నాచేత ఒక్కపనికూడా చేయించడం మానేసింది ఆ గౌరవం నేను వాళ్ళకి నెలనెలా కొంత పంపుతున్నదానికి ప్రతిఫలం!

ఈ మాత్రం మనశ్శాంతికూడా ఉండదు. వేనిది మానేసి మళ్ళీ వాళ్ల దగ్గర చేరితే. అందుకే నా జీవితం నాశనం చేసిన వ్యక్తి దగ్గరే పని చేస్తున్నాను— అభిమానం చంపుకుని, అందుకే నీ జీవితంకూడా వాలాగా పాడు కాకూడదని నిన్ను హెచ్చరిస్తున్నాను.'

ఆమె చేతుల్ని తనచేతుల్లోకి తీసుకుంది ఇందిర 'పిచ్చిదానా. ఈ ఇందిర నీ అంత అమాయకురాలు కాదు తెలుసా !... పాపం ఇంతటి బాధని దాచుకుని తిరుగుతున్నావు?'

వాచి చూసుకుంది పద్మ.

గభాలున లేచి 'శా ఇందిరా, మాటల్లో పడి టైం చూసుకోలేదు. ఇప్పటికే మనం లేటయ్యాం' అంది ఖంగారుగా.

ఆమె భుజంమీద చేయివేసి బలవంతాన కూర్చోపెట్టింది ఇందిర. 'మరేం ఫరవాలేదు నేనున్నానుగా !'

'రాంప్రసాద్ వచ్చేవేళకూడా అవుతోంది ఇందిరా !'

'నాన్సెన్స్. వాడితల్లో జేజెమ్మ వచ్చినా నీకు అభయం ఇస్తున్నాను. వెనకటికి శ్రీకృష్ణుడు అన్నాడుటలే 'నాకేంలల్లాడదు' అని... అన్నట్టు ఒకకథ చెప్పనా...పూర్వం రాక్షసులు తపస్సులుచేసి శివుడిలాంటి

# పరివృత్తం

అమాయకపు దేముడ్ని పట్టుకుని వరాలు పుచ్చుకునే వాళ్ళు. తరువాత రెచ్చిపోయి అడ్డమయిన వెధవపనులన్నీ చేస్తుండేవాళ్ళు. పాపం సగటు మానవులు వాళ్ళబాధలు పడలేక ఋషుల్ని వగయిరాలని విష్ణుమూర్తి దగ్గరకు రాయబారం పంపేవారు - దుష్ట శిక్షణకోసం అవతారం ఎత్తమని. వారు చిద్విలాసంగా నవ్వుతూ కొంతకాలం తాత్సారం చేసేవారు.

ఈ రాక్షసుల ఆటలు సదరు విష్ణుమూర్తిగారు చిద్విలాసంగా నవ్వినంతకాలమే! చివరికి కోపంవచ్చి అవతారం ఎత్తటం వీళ్ళ గోహాసేంద! అదీ అవతరాల కథ... ఒక పనిచేస్తావేమిటి పద్మా, ఈ ఉద్యోగానికి రాజీనామాచేసి పారెయ్! హాయిగా ఇద్దరం కలిసి వెళ్ళిపోదాం. ఈ స్కాండల్ దగ్గర మనలాటి వాళ్ళు పనిచేయడం ఏమిటి?...నీకు ఎటువంటి కోరికలున్నాయో మచ్చుకి రెండుమూడు చెప్పు. చిటికెలో జరిగేట్టు చూస్తాను బంగళాలో మకాం, కారు మెయిన్‌టెయిన్ చేయడం, ఆల్సేషియన్‌తో బీచికి వెళ్ళడం, చెప్పు పద్మా.'

తెల్లబోయింది పద్మ.

'ఏమిటి ఇందూ. నీకు రాత్రి ఏమీ కాలేదు కదా! పోదాం పద, నీ తరహా చూస్తుంటే నాకు...'

ఫకాలున నవ్వేసింది ఇందిర.

'నో మై డార్లింగ్! నీ కోరికలేమిటో చెప్పు చిటికె తర్లీ అంటే అలా భయపడిపోతావేమిటి? సిల్లీ! పోనీ మాంచి కుర్రాడ్ని ఉజ్వలభవిష్యత్తున్న వాడిని చూస్తాను. పెళ్ళిచేసుకుంటావేమిటి?'

గభాలున లేచింది పద్మ. ఇందిర చేయి పుచ్చుకుని మాట్లాడనీయకుండా అవతలకు లాక్కుపోయింది. నవ్వుతూ ఆమె ననుసరించింది. ఇందిర.

ఆఫీసులోకి అడుగుపెడుతూనే జగన్నాథం పెద్దగా 'ఇందిరగారూ, మీకోసం అయ్యగారు అరగంటక్రితం అడిగారు. తమరి దర్శనం ఇప్పటికయింది. పిలుస్తున్నారు. లోపలికి వెళ్ళండి మరి' అన్నాడు.

అతని మాటలు పట్టించుకోకుండా ముకుందం వైపు చూసి 'ముకుందంగారు, వాతో ఏమయినా మాట్లాడాలనుకుంటున్నారా?' అనడిగింది ఇందిర.

'ఫరవాలేదులెండి ముందు మానేజరు...'

'నో, నో ముందు ముఖ్యమయిన విషయాలు, రండి—అలా కాన్‌టీన్‌లో కూర్చుని మాట్లాడుకుందాం.'

'పిలుస్తున్నారని చెప్పిన మాట వినబడలేదా మీాకు' అన్నాడు జగన్నాథం.


'చెప్పడంతో మీ డ్యూటీ అయిపోయింది. మీా పని మీారు చూసుకోండి ... రండి ముకుందంగారూ' అంటూ బయటికి నడిచింది ఇందిర. ఇబ్బందిగా ముఖం పెట్టి అనుసరించాడు ముకుందం.

ఆఫీసంతా ఆశ్చర్యపోయింది.

'ముకుందంగారూ, ముందు మీాకు థాంక్స్ చెప్పనివ్వండి నన్ను. రాత్రి అటువంటి అసహాయ స్థితిలో మీా రాక నాకు చాలా ధైర్యాన్నిచ్చింది. ఎలా వచ్చారు అక్కడికి ?'

'సూచనప్రాయంగా పద్మ చెప్పారు. ఎందుకయినా మంచిదని అటుకేసి వచ్చి తిరిగి వచ్చేస్తుంటే బాస్ కారు ఆగపడింది. లోపల ఆడమనిషి మీారేమోనని అనుమానం వచ్చింది. ఎటూ తేల్చుకోలేక కారు వెళ్లిన వైపే చూస్తుండిపోయాను. అది తోటకేసి పోవడంతో నేను అనవసరంగా భయపడుతున్నానేమోనని ఇంటికి బయలుదేరబోయాను. అంతలో పిస్టల్ పేలుడు వినబడింది. భయపడినంతగా అవుతోందని వెనక్కి తిరిగాను.

అంతలోనే మీారు అగపడ్డారు... ఏమీా



# శుభవార్త

**డాక్టర్లకు సాధ్యంగాక వదలి వేయబడిన అన్ని వ్యాధులకు చికిత్స చేయబడును**

మధుమేహము, రక్తపుపోటు, కుష్ఠు, బొల్లి, కేన్సర్, క్షయ, సంతానము లేనివారు కూడా శ్రీ యోగిగారి చికిత్సవలన సంపూర్ణఫలమును బడయగలరు

కావలసినవారికి కాయకల్ప చికిత్స చేయబడును. ఈ చికిత్స వలన దేహములో వున్న వ్యాధులు తొలగిపోవుటయేగాక నూతన యవ్వనము కలుగును. వివరాలు కోరువారు పోస్టుఖర్చులకు ఒక రూపాయి పంపవలెను.

**శ్రీ యోగాశ్రమము**
పి. ఓ. పెదవాల్తేరు, విశాఖపట్నం



**వాయిదాలపద్ధతిపై ట్రాన్‌సిస్టర్**

నెలకు రు. 30/- వంతున చెల్లించి "నేషనల్" పోర్టబుల్ 3 బ్యాండ్, ఆల్ వరల్డ్ ట్రాన్‌సిస్టర్ పొందండి. దీనికి పగుల నట్టి ప్లాస్టిక్ పెట్టె కూడా వుండగలదు.
వెంటనే వ్రాయండి.

Jagson Agencies (WAP-88)
P. B. 1212, Delhi-6.



**రు. 15 మాత్రమే పెట్టుబడిపెట్టి**

స్త్రీ, పురుషుల చేతి గడియారాలు, రేడియోలు, కుట్టు యంత్రాలు, ప్రెషర్ కుక్కర్లు, టెరిలిన్ సూట్సు, కెమెరాలు, పంకాలు, లేక ఆల్ వరల్డ్ ట్రాన్‌సిస్టర్, మా కో-ఆపరేటివ్ అమ్మకపు ప్లాను ప్రకారం రు. 15/- ఖర్చుచేసి, పొందండి. భారతీయు లందరూ చేరవచ్చును. వివరాలకు వ్రాయండి.

GERMAN TRADERS(PW 15)
P. Box 1322, DELHI-6


# పరివృత్తం

జరగలేదు కదా!'

'జరుగుతుందని పసిగట్టడంవల్లనే ఆత్మ రక్షణార్థం పిస్టల్ తీసుకువెళ్ళాను. దౌర్జన్యం చేయబోయాడు. మాటంగులో నా నేర్పు చూపించాను. ఆట కట్టించాను. కాని చీకటి చూస్తే భయం వేసింది. దేముడిలా మీరు అగపడ్డారు. మీరు తాళం చెవులు తీసుకువెడితే ఏమన్నా అన్నాడా?'

'నేనూ ఏమీ మాట్లాడలేదు. అతనూ ఏం మాట్లాడలేదు. సైలెంట్ పిక్చరులా ఉట్టి ఏక్షన్ మాత్రమే!'

'ఎవ్వరికీ చెప్పలేదుగా మీరు.'

'హా.'

'థాంక్స్, నాకు ఒకటి అనిపిస్తోంది ముకుందంగారు, ఈ ఉద్యోగంలోకి రావడం నిజంగా నా అదృష్టం అని, మీరు, పద్మ నాకు ఇంకోరకంగా పరిచయం అయేవారా? కాని ఇద్దరు మంచి మనుషులు ఇలా రాటయి పోవడం నాకు నచ్చడం లేదండి. నేటితో ఈ పనికి రాజీనామా చేస్తున్నాను. మీరూ చేసెయండి. మీరు, పద్మ నాతో వచ్చేయండి మీ ఇద్దరిలాంటి స్నేహితులు నాకు కావాలండి.'

ముకుందం ఆమె మాటలతీరుకి ఆశ్చర్యపోయాడు.

'మీరేమీ అనుకోకపోతే ఒక్కమాట. మీ ప్రవర్తన నాకు కొంచెం వింతగా ఉందిరోజా. అసలాఫీసుకి రావడమే ఆలస్యంగా వచ్చారు. ఆఫీసరు కబురుచేసినా పట్టించుకోకుండా నాతోటి బయటికి వచ్చారు. ఇప్పుడు నన్ను ఉద్యోగం మానేయమంటున్నారు. మీరు మానేస్తానంటున్నారు... లోపలికి వెడదాం పదండి ఇందిరగారూ— మనలాంటివాళ్ళు ఆఫీసరుకి కోపం తెప్పించడం మంచిదికాదు. అసలే మీరంటే ఫైరయిపోతుంటాడు రాంప్రసాద్.

'అయిపోనీయండి ముకుందంగారు, నేను అతనితో మాట్లాడడం ఆలస్యమవడం అతని అదృష్టం! మాట్లాడిన మరుక్షణం భస్మం. చూస్తారా—పదండి.'

ఆమెవెంట లోపలికి నడిచి తన సీట్లో కూర్చునే ముందు 'తొందరపడకండి' అని మెల్లిగా అన్నాడు ముకుందం.

నవ్వి పద్మ దగ్గరకు వెళ్ళింది ఇందిర. అంతలోనే ప్యూన్ వచ్చి 'అయ్యగారు రమ్మంటున్నారు వెంటనే!' అన్నాడు.

'చూశావుగా. పిలుపుమీద పిలుపు— అంత తొందర చరమాంకానికి'.

నవ్వుతూ వెళ్ళబోతున్న ఇందిర కొంగు పుచ్చుకుని వెనక్కిలాగి 'తొందరపడనని మాటివ్వు ఇందూ, జీవితం మనం అనుకునేటంత సుఖంగా ఉండదు. మనమే సర్దుకుపోవాలి. నీ ప్రవర్తన నాకు భయంగా ఉందిరోజా' అంది పద్మ.

నవ్వేసింది ఇందిర. 'పిచ్చి పద్మా, చూస్తావుగా' అంటూ లోపలికి వెళ్ళింది.

'నేనే రావాలనుకుంటున్నాను. పిలుపూ వచ్చింది.'

తలెత్తి ఆమెవంక చూశాడు రాంప్రసాద్. తరువాత తన వెనకనున్న గడియారంకేసి చూస్తూ 'ఇప్పుడు ఎంతయింది? ఆఫీసు ఎన్నింటికి? నీ ప్రవర్తన ఏమీ బాగా లేదు' అన్నాడు కోపంగా.

'ప్రవర్తన అంటే ఆఫీసులోనా, బయటా?'

'అనవర ప్రసంగం. దీనికి నీ సమాధానం కావాలి నాకు.'

'ముందు లోపలికి వచ్చినవాళ్ళని కూర్చోమనేపాటి కర్టసీ తెలియాలి. దీనికి సమాధానం కావాలి నాకు.'

'డోన్టాక్! నీ ఈ ప్రవర్తనకి నిన్ను ఈ క్షణంలో ఉద్యోగంలోంచి తీసేయగలను తెలుసా?'

'బెదిరిస్తావా రాంప్రసాద్. ఆ ఆఫీసు పాడ్ ఇటివ్వు.'

ఆశ్చర్యంగా ఆమెవంక చూశాడు రాంప్రసాద్.

'అలా చూస్తావేం? ఆల్‌రైట్' అంటూ అతని ముందున్న ఆఫీసు లెటర్‌పేడ్ తీసుకుని గబగబ రాసి కాగితం చింపి అతని ముందు పడేసింది.

చదువుకున్నాడు రాంప్రసాద్—

'ఆడవాళ్ళపట్ల అవినీతికరంగా ప్రవర్తించే మానేజరు ఉన్న ఇక్కడ పని చేయడం నా కిష్టంలేక ఉద్యోగానికి రాజీనామా ఇస్తున్నాను.'

'తొందరపడుతున్నావు ఇందిరా—ఉద్యోగం పోయాక పడేపాట్లు తెలియనట్లుంది. ప్రతినని రికమెండేషన్లమీద ఇవ్వరు తెలుసా?'

'అనవసరం: అది నా రాజీనామా మాత్రమే. నీ ప్రవర్తనకి నీ పంజాయిషీ కావాలి నాకు''

'నీ అంతస్తు తెలిసే మాట్లాడు తున్నావా?'

మాట్లాడకుండా కాగితంమీద ఒక నంబరు రాసిచ్చి 'తెలుసుకుందువుగాని. ముందు హైదరాబాదుకి ఈ నెంబరుకి ట్రంకాల్ బుక్‌చేయి. క్విక్!'

'బసవరాజు !'

'అవును. అది బసవరాజు ఫోన్ నంబరే! అదయినా గుర్తున్నందుకు ఆనందం. ముందు బుక్‌చేయి.'

ఖంగారుగా లేచి ఆమెకేసి నడిచాడు రాంప్రసాద్.

'ఆల్‌రైట్, అపాటి గట్స్ లేవన్నమాట' అంటూవెళ్లి అతని కుర్చీలో కూర్చుని ఫోనెత్తి 'ట్రంక్స్ ప్లీస్—అర్జంటు' అని నంబరుచెప్పి 'బసవరాజు. పి. పి. కాల్'అంది.

రాంప్రసాద్‌లోని కోపం అంతా దిగజారి పోయింది.

'ఇందిరా, తొందరపడుతున్నావు. ఈ కాస్త దానికి హంగామా చేయకూడదు. మనలో అభిప్రాయభేదాలుంటే మనం మనం సర్దుకోవాలి. అంతేగాని...'

'స్టాపిట్ రాంప్రసాద్. ఈ రోజుతో నీ ఆటకట్టు. కాసేపట్లో కాల్ వస్తుంది నేను అన్నయ్యతో మాట్లాడేదాకానే నీ ఉద్యోగం.

'అన్నయ్యా?'

'ఎస్. బసవరాజుగారి చెల్లెల్ని. పాపం, తెలియక నా మీదనే చేయిచేసుకో బోయావు...కావాలంటే అన్నయ్య రాసిన ఉత్తరం ఇదుగో చూడు.'


రాంప్రసాద్ నిలువునా వణికిపోయాడు. 'సారీ మాడమ్, పొరపాటయింది ... క్షమించండి. ఈసారికి సన్ను...ప్లీస్. మరెప్పుడూ ఇలా బిహేవ్ చేయను.'

'నో రాంప్రసాద్. నీ ప్రవర్తన గురించి చాలా విన్నాము. చివరికి ప్రత్యక్షంగా ఇక్కడి పరిస్థితులని చూశాను ... ముందు ఆ అద్దాలకవతల నుంచుని మన్ని చూస్తూ, నీ ఖంగారుచూసి హడలిపోతున్న నీ శిష్యుడు జగన్నాధాన్ని అలా చూడవద్దని చెప్పు. క్విక్, పంపించెయ్.'

'రాంప్రసాద్ గబుక్కున తలుపుతీసి



కే. వి. కృష్ణమూర్తి ఆచార్యారిగారి
"మేల్‌మాయిల్ మందు"
తెల్లరంగు, ఎఱ్ఱరంగు పొడలు, దద్దుర్లు, గజ్జి,
మరియు వెడ్డనీరు వ్యాపించినందున ఏర్పడు వినుగు
పుట్టించు రణములు మొదలగు
దీర్ఘకాల చర్మరోగములకు ఉత్తమ నివారిణి
వివరములకు
సిద్ధ డాక్టర్ కే. వి. కృష్ణమూర్తి ఆచార్యారి & సన్సు
8/22, మేల్‌మాయిల్, (P. O.) N. A. Dt.



# పరిష్కృతం

జగన్నాథంతో ఏదో చెప్పాడు. అతని ముఖంలో హటాత్తుగా కనిపించిన భయం చూసి నవ్వుకుంది ఇందిర.

'వెళ్ళిపోయాడండి... నన్ను ఈ సారికి... దయ ఉంచి... నేను చేసింది చాలా తప్పండి... కాని ఈసారికి...మిమ్మల్ని...'

'లాభంలేదు రాంప్రసాద్, అలా కనబడుతున్న పద్మ వంక చూడు. ఆ అమ్మాయి జీవితం పాడవటానికి కారణం నువ్వు కదూ!'

తలవంచుకున్నాడు రాంప్రసాద్.

'నాకు అన్ని విషయాలు తెలుసునని నువ్వు తెలుసుకోవడం మంచిది. ఈ భోగం, ఈ అందమయిన ఆఫీసురూము ఇంక కొద్ది సేపు మాత్రమేనని కూడా తెలుసుకోవడం మంచిది.'

అంతలో ఫోన్ రింగయింది. రాంప్రసాద్ దాని వంక భయంగా చూశాడు.

ఫోనెత్తి 'హలో, ఎస్—ఇందిర స్పీకింగ్... బసవరాజుగారు లేరా! సెక్రెటరీ ఉన్నారా—నో, బసవరాజుగారితోనే మాట్లాడాలి. కాల్ కేన్సిల్ చేయండి. థాంక్స్' అని పెట్టేసి 'అదృష్టవంతుడివి రాంప్రసాద్, కొద్దికాలంపాటు నీ ఉద్యోగం నిలిచింది—నేను హైదరాబాదు చేరేదాకా. ఈ రోజే వెడుతున్నాను. ప్యూన్ని పిలిచి నాకు టికట్ బుక్ చేయించు.'

'అలాగేనండి' అంటూ గబగబ బయటికి నడిచాడు రాంప్రసాద్.

ఇందిర కూడా బయటికి వచ్చింది. అందరూ నిలబడి ఉన్నారు. పద్మ దగ్గరకు వెళ్ళింది.

'అదేమిటి పద్మా నిలబడ్డావు—జగన్నాథం వార్త అప్పుడే చేరవేశాడన్నమాట అందరికీ. నో, నో, అటువంటి ఆచారాలంటే అసహ్యం నాకు. అయినా నేను నీకు మామూలు ఇందిరనే! ... ఈ రోజు వెళ్ళిపోతున్నాను పద్మా, హైదరాబాదు. ఇక్కడ ఉన్నన్ని రోజులు వంటరితనం లేకుండా చేశావు. నీ స్నేహం మరిచిపోలేను. అయినా చూస్తావుగా నేను నిన్ను మరిచిపోయిందీ లేనిదీను... మరేమీ అనుకోకపోతే నా సామాను స్టేషనుకి తీసుకుని వస్తావా, నాకు దారిలో కొంచెం పనులున్నాయి చూసుకుని వస్తాను.'

'అలాగేనండి'

'నో, నువ్వు నన్నలా పిలవకూడదు. ఇందిరా అనాలి.'

ఇద్దరూ నవ్వేశారు.

ముకుందం వైపు తిరిగి 'ముకుందం గారూ, మీరూ స్టేషనుకి వస్తారు కదూ'

'తప్పకుండానండి'

'వస్తామరి.' అంటూ బయటికి నడిచింది.

'నా కారు తీసుకువెళ్ళండి' అన్నాడు రాంప్రసాద్ ఆమె వెంట నడుస్తూ.

'వద్దు, ఆ కారెక్కలేను. టాక్సీ పిలిపించండి'

గ్రంథాలయం బోర్డు చూసేసరికి హటాత్తుగా సరళ గుర్తొచ్చింది ఇందిరకి. డ్రైవర్ని పిలిచి 'నీకు వెంట్రాపుగారిల్లు తెలుసా?' అంది.

'అయన తెలియకపోవడమేమిటండీ'

'అయితే వాళ్ళింటికి దగ్గర కాస్త ఆపనుంది, అక్కడ ఆపు.'

బయట బోర్డు చూసి, అదే ఇల్లని నిర్ధారణ చేసుకున్నాక 'డ్రైవర్, లోపలికి వెళ్ళి సరళగారి కోసం వచ్చారు, ఒక్కసారి రమ్మన్నారని చెప్పు' అంది.

ముందు డ్రైవరు, వెనక మొరుగుతున్న కుక్కని అదుపులో పెడుతూ సరళ వచ్చారు కారు దగ్గరకు.

లోపలికి చూసి 'నువ్వా ఇందిరా, ఇదేమిటి అక్కడే ఉండిపోయావు లోపలికి రా' అంది సరళ.

'లేదులే సరళా, తొందరగా వెళ్ళిపోతున్నాను. కలుసుకుంటానని మాట ఇవ్వడం వలన వచ్చాను.'

'వెళ్తొస్తానని చెప్పేందుకా!—అసలెందుకు వచ్చావు, ఇంత హడావుడిగా ఎందుకు వెడుతున్నావు?

'చిన్న పనిమీద వచ్చాను సరళా, ఇక్కడ బసవరాజు అండ్ బ్రదర్స్ అనే కంపెనీ...

'తెలుసును!'

'ఆ బసవరాజు మా అన్నయ్య, ఈ ఊరి మానేజరు ప్రవర్తన గురించి చాలా రిపోర్టులు వచ్చాయి. కాని అన్నయ్య లక్ష్య పెట్టలేదు. చివరికి నేను పట్టుపడితే నన్నే వాటి విషయం తేల్చుకు రమ్మనమని పంపాడు. వచ్చిన పనయింది. ఆ ఆరోపణలన్నీ అక్షరాలా యదార్థాలని ఋజువు అయింది. రేపు అన్నయ్యతో మాట్లాడటం, సదరు మానేజరుగారికి ఉద్యోగం ఊడగొట్టడం — అదీ మన పరిశోధన ఫలితం. మరి పనయిపోయిందిగా అందుకు వెడుతున్నాను. అన్నయ్యమీదా, అమ్మమీదా బెంగగా ఉంది.'


'బసవరాజుగారు మీ అన్నయ్యన్నమాట!' అంది ఆశ్చర్యంగా సరళ.

'అవును సరళా, ఇంతపెద్ద కంపెనీ వాడి స్వయంకృషివలన తయారయినదే! మరి నే వస్తాను గుడ్‌లక్'

కారు స్టార్టయింది. చేయి ఊపుతూ అలానే నిలబడి పోయింది సరళ...

రైలు ప్లాటుఫారం మీద ఆగి ఉంది. సూటుకేసు, హోల్డాలు లోపల సర్దించి దిగింది ఇందిర.

పద్మ, ముకుందరావు వెంటంగా వెళ



ఇద్దారు.

'మరి శలవు పద్మా. ముకుందంగారూ, మరచిపోకండి. కంటికి రెప్పల్లా కాపాడారు మీారిద్దరూ నన్ను. మీాలాంటివారు ఆఫీసులో ఉండడం నిజంగా అదృష్టం. అన్నయ్యకి విషయాలు చెబితే ఎంతో ప్లీజవుతాడు.' అంది ఇందిర.

అంతలో హడావుడిగా సరళ, ఆమెకు కొంచెం వెనకగా రాంప్రసాదూ వచ్చారు. వస్తూనే ఇందిర చేతులు పుచ్చుకుని 'ఇందిరా, ఇంతమంది లేకపోతే నీ కాళ్ళ పట్టుకునేదాన్ని. నా ముఖం చూసి, మన స్నేహాన్ని గుర్తుచేసుకుని ఆయన్ని క్షమించు' అంది సరళ.

ఆశ్చర్యపోయింది ఇందిర.

'వ్హాట్—ఆయనంటే?'

'అవును. నీ కోపానికి గురయింది మా వారే! చాలా రోజులుగా ఆయన్ని గురించి కొన్ని విషయాలు వింటున్న నేను పట్టించుకోలేదు. ఇంతగా దిగజారిపోతారనుకోలేదు... ఇద్దరి తరపునా కోరుకుంటున్నాను, ఎలాగయినా ఈసారికి క్షమించమని.'

అని వెనక్కి తిరిగి రాంప్రసాద్ కేసి చూసింది సరళ. అతను గభాలున ముందుకు వచ్చి 'అవును. ఇందిరగారూ, జీవితంలో మళ్ళీ ఇటువంటి పనులు చేయనని మాట ఇస్తున్నాను. ఈసారికి క్షమించండి' అన్నాడు.

'భలే చిత్రంగా ఉంది సరళా! శ్రీవారి చిద్విలాసాలు వింటూ వారి ప్రయోజకత్వానికి మురిశావన్నమాట. చివరికి అవి ఉద్యోగానికే ఎసరు తెచ్చేసరికి కదిలావు... ఈయన మీావారని అనుకోలేదు సుమీా! ఆల్ రైట్ చూద్దాం.'

'చూద్దాం అంటే కాదు ఇందూ — నీ స్నేహితురాలి ముఖంచూసి ఆయన్ని క్షమించు. ఆయన ప్రవర్తన మార్చే పూచీ నాది' అంది సరళ ప్రాధేయపూర్వకంగా.


'అలాగే సరళా, తప్పకుండా చూద్దాం, అన్నయ్యకి చెబుతాగా.'

అంతలో రైలు కదలడంతో రైలెక్కి వెనక్కి వెళ్ళిపోతున్న ప్లాటుఫారంమీాద కన్నీళ్ళ మధ్యనుంచి చూస్తున్న పద్మని, ఆమె ప్రక్కగా నిలబడిఉన్న ముకుందాన్ని చూసి బరువుగా చేయి ఊపింది ఇందిర.

రైలు వేగం అందుకుంది.

(అయిపోయింది)


మొటిమలు, పులిపిరి,
చెమట కాయలు
మరియు
సాధారణ చర్మ వ్యాధులకు




నీకో

క్రిమినాశక సబ్బు

నీకో ప్రఖ్యాతి గాంచిన అసలైన క్రిమిసంహారక సబ్బు. నీకో మూడు విధముల లాభాన్నిస్తుంది—శుభ్రత, దుర్వాయువు నాశనం మరియు రక్షణ—మీ చర్మాన్ని శుభ్రంగాను, ఆరోగ్యంగాను ఉంచుతుంది. మరియు మొటిమలు, పులిపిరి, సాధారణమైన ఇతర చర్మవ్యాధుల నుండి కాపాడుతుంది. నీకోతో స్నానం చెమటకాయల చికాకును తొలగించి తాజాగా ఉండేటట్లు చేస్తుంది.



నీకో యుక్తి.
షాంపూ ప్రయోగం:



నీకో యుక్తి.
దుర్గంధనాశక ప్రయోగం:

ప్రతిదినం-మీ చర్మానికి తగినంత జాగ్రత్తను ఇవ్వండి

నీకో — పార్క్-డేవిస ఉత్పత్తి